తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
గురువారం 08 మే 2025 | పేజీలు : 8

### ప్రతి పేద కుటుంబ కల ఇల్లు

# ఆ కలను నిజం చేస్తున్నాం

○ జాబితాలో పేరు లేని వారు ఆందోళన పడవద్దు ○ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పినపాక, మే 07(జనంసాక్షి):** రానున్న మూడు, నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి అన్నారు. బుధవారం పినపాక మండలం గొట్టెల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున నిర్మిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా ఇళ్లు లేక పేద ప్రజలు ఎదుర్కోన్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడత 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, మలివిడతలో అధికారులు లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేస్తామని తెలిపారు. అర్హులు కాకపోయిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయరాదని స్పష్టం చేశారు. ఎవరైనా అర్హుల జాబితాలో తప్పులు చేస్తే దానికి బాధ్యత వహించేది సంబంధిత అధికారి మాత్రమే అని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి పార్టీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. ప్రజలకు మంచి చేస్తే కూడా ఓర్వలేక ప్రతిపక్షాల నేతలు విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, తుళ్లూరు బ్రహ్మయ్య, బాల సాని లక్ష్మీనారాయణ,

మిగతా 2లో

## సాగర్ బీసీ స్కూల్ ప్రిన్సిపల్ గా రవికుమార్ బాధ్యతలు



**నాగార్జునసాగర్,మే 07 (జనంసాక్షి)** నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా రవికుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ ప్రిన్సిపల్ గా పనిచేసిన రాజశేఖర్ నిడమనూరు మండలం వేంపాడు స్కూల్ కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న రవికుమార్ బదిలీపై నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల కు వచ్చారు. బదిలీపై వెళ్లిన ప్రిన్సిపల్ రాజశేఖర్ ని సిబ్బంది ఉపాధ్యాయులు ఘనంగా శాలువలతో సత్కరించారు.

## సూర్యాపేట జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ ఏర్పాటు చేసిన సమాచార హక్కు, గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ భాగస్వామ్యంతో నల్గొండ ప్రాంతీయ శిక్షణా కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి యాదగిరి,సమన్వయ కర్తలుగా సూర్యాపేట డివిజనల్ పంచాయతీ

మిగతా 6లో

### కల్లూరు మండలంలో

## గాలివాన బీభత్సాం

### దెబ్బతిన్న ఆరు నివాస గృహాలు



2లో

## ఇందిరమ్మ ఇళ్ల పథకం కాంగ్రెస్ తోనే సాధ్యం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే జారె



**చంద్రుగొండ, మే 7 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇల్లు పంపిణీ నిర్మాణం కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమని అది తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతిపక్షాలు కుళ్లుకునేలా కార్యక్రమాన్ని చేపట్టి ఎల్ల నిర్మాణాన్ని ప్రారంభించామని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ తెలిపారు. బుధవారం చంద్రుగొండ మండలం మంగయ్య బంజరలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్ల శంకుస్థాపనలో ఆయన పాల్గొని మాట్లాడారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కూడా పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సన్న బియ్యం పంపిణీ ఇందిరా జల సౌర వికాస్ 11 ద్వారా పోడు పట్టా రైతులకు సౌర ఫలకాలతో బోర్లను వేయించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలోనే చంద్రుగొండ మండలంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అది తన సహాయం గా ఉందన్నారు. ఈనెల 10న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బెండలపాడు సమీపంలో ఇందిరా జల సౌర వికాస పథకం లో మంజూరైన బోర్లను ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమాన్ని రైతులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో

మిగతా 4లో

జనంసాక్షి

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**

**చింతపల్లి మే 07 (జనంసాక్షి)**
మండలకేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో స్థానిక ఎంపీడీఓ తన ఇష్టనుసారంగా వ్యవరించి అధికార పార్టీ కార్యకర్తలకు ఇండ్లు మంజూరు చేసారని ఆరోపిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించి ఎంపీడీఓ సుజాతకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 45ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు ఇవ్వగ లబ్దిదారుల ఎంపికలో స్థానిక ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవరించి అనర్హులను అర్హులుగా చేర్చారని ఆరోపించారు. ఎంపిక చేసిన లబ్దిదారుల్లో సుమారు 25మంది వరకు అనర్హులు ఉన్నారని ఆరోపించారు.గ్రామంలో ఇండ్లు ఇండ్లు తిరిగి లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టీ నాయకులకు అధికారులు వత్తాసు పలికి వారికి సానుకూల పేర్లను నమోదు చేశారని ఆరోపించారు. గ్రామంలో అర్హులకు కాకుండా అనర్హులను జాబితాలో చేర్చడంతో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. ఇట్టి విషయం పై ఎంపీడీఓ ను వివరణ కోరగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటి కైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, వందనపు ఆంజనేయులు, నల్ల శంకర్, ఎండి ఖాలేద్, ఎర్ర వెంకటయ్య, మాసాని పెద్దయ్య, ఉప్పల యాదయ్య, అజార్, ఫయాజ్, ధనరాజ్, సిద్దె శ్యామ్, ఊరే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి

## 332వ ఆరాధన మహోత్సవం



**బూర్గంపహాడ్ మే07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయములో స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధనా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. స్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి అయిన రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆలయ ధర్మకర్త కణసాని కృష్ణమా చారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలజ్ఞానాన్ని (భూత, భవిష్యత, వర్తమాన) కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ వచ్చిన భక్తులు అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనసాని కృష్ణమాచారి, కోటేశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం వీర భద్రచారి, భాస్కరాచారి, కందుకూరి శ్రీనివాసాచారి, డాక్టర్ లక్కోజు విష్ణు, యాలబాక వినోద్, గ్రామ విశ్వబ్రాహ్మలు, భక్తులు పాల్గొన్నారు.

# పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యం

**ఉచిత క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

**నల్లగొండ సూర్యాపేట నకిరేకల్ భువనగిరిలో ఫ్రీ సమ్మర్ క్యాంప్**

**నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సయ్యద్ అమీనుద్దీన్**

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ఉచిత క్రికెట్ శిక్షణను అందిస్తున్నట్లు నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సయ్యద్ అమీనుద్దీన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ హై స్కూల్ లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ, సూర్యాపేట, నకిరేకల్,భువనగిరిలో ఉచిత శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. క్రికెట్ లో శిక్షణ కొరకు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా మంచి నైపుణ్యం నెల కోచ్ లతో శిక్షణను అందిస్తామన్నారు.వారానికి ఒకసారి ప్రత్యేక కోచ్ తో శిక్షణ ఉంటుందని తెలిపారు.అండర్-14, 16, 19, 25 కేటగిరిలలో ఉత్తమ ప్రతిభను కనబరిచే క్రీడా కారులను ఎంపిక చేస్తా మన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెలాఖరులో నల్లగొండలో జరిగే ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ పోటీల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టును ఎంపిక చేసి హెచ్ సిఏ ఆధ్వర్యంలో జరిగే మ్యాచ్ లకు పంపుతామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ టీమ్ రాష్ట్రస్థాయిలో ఉన్నతంగా రాణిస్తుందని తెలిపారు. ఉచిత క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, కోచ్ లు షఫీవుద్దీన్, రాము, ఉస్మద్, జానయ్య, అమృత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




## కల్లూరు మండలంలో గాలివాన బీభత్సం

**దెబ్బతిన్న ఆరు నివాస గృహాలు..**

కల్లూరు మే 07(జనం సాక్షి)
కల్లూరు మండలంలో మంగళవారం రాత్రి ఆకస్మాత్తుగా ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కురిసిన వర్షానికి నిరుపేదలు నివాసం కోసం ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లు ఆరు గృహాలు దెబ్బతిని పలు కుటుంబాలు నిరాశ్రయులు అయినారు. గాలివాన బీభత్సానికి నివాస ఉండటానికి ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లు పూర్తిగా పై కప్పులు లేచిపోయి వర్షాలకు ఇళ్లల్లో సామాగ్రి మొత్తం తడిసిపోయి పక్క గృహాల్లో తలదాచుకునే పరిస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని పోచవరం గ్రామంలో గొర్రెపాటి సంధ్య ఇంటి పైకప్పు పూర్తిగా లేచిపోయింది. చిన్న కోరుకొండిలో జె నాగమణి, కే సుశీల, నడిపూడి వెంకటేశ్వరరావు, గృహాలు పైకప్పులు పూర్తిగా లేచిపోయి సమీపములోని దూర ప్రాంతంలో పడిపోయాయి . మర్లపాడు గ్రామంలో వాడపల్లి తిరుపతమ్మ గర్నపూడి భూలక్ష్మి గృహాలపై కప్పులు పూర్తిగా లేచిపోయి దూరంగా పడిపోయి నాయి. దీంతో ఆయా బాధిత కుటుంబాలు రాత్రిపూట సమీప గృహల్లో తల దాచుకున్న పరిస్థితి ఏర్పడింది. గాలివాన బీభత్సానికి నివాస గృహాలు దెబ్బతిన్న విషయం తెలుసుకున్న తహసిల్దార్ పులి సాంబశివుడు రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ సుజాతను ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న ఇళ్లను సందర్శించి పంచనామా నిర్వహించి నివేదిక అందించాలని ఆదేశించారు. దీంతో ఆర్ఐ సుజాత సిబ్బందితో కలిసి బుధవారం ఆయా గ్రామాల్లో గాలి దుమారానికి దెబ్బతిన్న ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేశారు. జరిగిన నష్టాన్ని అంచనా వేయించారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య**

పినపాక, మే 07 (జనం సాక్షి):
అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న సరైన ఆచరణ లేదన్నారు. కేవలం గ్రామాల్లో కొంతమందికి మాత్రమే ఇల్లు కేటాయించారని విమర్శించారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో కొంతమందికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు.ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు. పేద ప్రజలందరికి న్యాయం జరగకపోతే ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సిపిఎం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, మడివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు





సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పార్వతి దేవి అంశయైన శ్రీవాసవి మాత జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సోను శుక్ల మూలవిరాట్ వాసవి మాతకు, గణపతి,నగేశ్వర స్వామి, వాసవి మాత ఉత్సవ విగ్రహంకు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రీకులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత పారాయణం, శ్రీలలిత మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించగా దేవాలయ అర్చకులు గణపతి పూజ పుణ్యాహవాచనం మంటపారాధన తదితర పూజలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు సింగిరికొండ సురేందర్,ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, కమిటీ సభ్యులు సింగిరికొండ రవీందర్, మీలా వాసుదేవరావు, తోట శ్యాంప్రసాద్, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రామమూర్తి,చిలుకల శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ,పబ్బతి వేణుమాధవ్, బచ్చు పురుషోత్తం,మిట్టపల్లి రమేష్ స్వాతి, గుండా ప్రేమలత, గుండా సుధామాధురి,జ్యోతి, తేడ్ల పల్లవి, తోట కమల, మిట్టపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**◆ఉన్నత చదువులు చదివిన సాంకేతిక అర్హతలు లేని కారణంగా ఉపాధి పొందలేకపోతున్నారు**

**◆ఉచిత కంప్యూటర్,టైలరింగ్ శిక్షణను యువత సద్వినియోగ పరచుకోవాలి**





**దేవరకొండ, మే 07 (జనంసాక్షి)**
ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిందని, స్కిల్ డెవలప్మెంట్ సామర్థ్యం ఉన్నవారే ఉపాధి పొందుతున్నారని, ఉచిత కంప్యూటర్ శిక్షణను ఉపయోగించుకొని యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలని పిఎసిఎస్ ఛైర్మన్ జాలే నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఎస్ ఎస్ వి వై వారి ఆర్థిక సహకారంతో కంప్యూటర్ మరియు టైలరింగ్ కోర్సులను వారు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మాజీ ఎంపీపీ నున్సావత్ పార్వతి చందు నాయక్, వి డి ఎస్ నాగేంద్ర, లావుడి భాష పాల్గొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా దేవరకొండ పట్టణ మరియు పరిసర ప్రాంత యువతకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని నడుపుతున్నమని బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు గ్రహీత లావుడి భాష పేర్కొన్నారు. కంప్యూటర్, కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, నిహారిక, నేనావత్ రవి, నున్సవత్ శాంతి, జయలక్ష్మి వెంకటేష్ నేత శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ ఎజెండా

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



కోదాడ,జనంసాక్షి:
పేద ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ అనంతగిరి 03 వ మండల మహాసభ అనంతగిరి మండల కేంద్రంలో డేగ వీరన్న భానోత్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ... కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పాలకులు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా కమ్యూని స్టు ఎజెండాను అమలు చేస్తామని ఎన్నికల తర్వాత వాటిని మరిచిపోయి దేశ సంపద మొత్తం కార్పొరేట్ వర్గాల పెత్తందారులకు దోచిపెడుతూ పేదవారిని విస్మరిస్తున్నారని, యువతకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటా యించకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా చోద్యం చూస్తున్నయని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగానికి కార్మిక రంగానికి బడ్జెట్లో నిధులను తగ్గించడం వలన దేశం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఈ సంవత్సరం మొత్తం కూడా మహాసభల సంవత్సరం అని పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వెళ్ళి ఉత్సవాలతో ముందుకు పోతూ అన్ని స్థాయిలలో మహాసభలను జయ ప్రదం చేసుకొని గత మహాసభల నుండి నేటి మహాసభల వరకు పార్టీ సాధించిన విజయాలు వైఫల్యాలు చర్చించు కుంటామన్నారు. నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించు కొని ప్రజల పక్షాన నిలబడి బలమైన పోరాటాలకు రూపకల్పన చేసుకుని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. 100 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగా15 నూతన మండల కౌన్సిల్ కమిటీని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, వీరబాబు నూకల శ్రీను వాకపు పుల్లారెడ్డి, బానోతు కోటేశ్వరరావు, నీరసాని రవి,అనంతగిరి ,మొగలాయి కోట, శాంతినగర్, బొజ్జగూడెం తండా, లక్కవరం, గ్రామాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని అలంకార్ రోడ్డులో సూర్యాపేట పట్టణ స్వర్ణకారులు సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 18వ ఆరాధన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ కా లజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, సంఘ సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంలో రాసిన ఎన్నో విషయాలు నేడు నిజమవుతున్నాయని అన్నారు. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఆనాడే బ్రహ్మంగారు చెప్పారని అంటూ ప్రజలు నేటికీ గుర్తు తెచ్చుకుంటారని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆయన బోధనలు మార్గదర్శనమని అన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తొగిటి మురళీ, పట్టణ అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి,రాష్ట్ర సలహాదారులు నారాయణదాసు రామాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాణాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అనుముల బ్రహ్మాచారి, నాయకులు తాడూరి నరసింహచారి, తంగేళ్లపల్లి నరసింహచారి, తొగిటి భార్గవాచారి, దాసోజు సుధాకర్, వుల్లి సుధాకర్, కందుకూరి రమేష్, భాస్కరాచారి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అనుమతి లేని పాఠశాల ఫ్లెక్సీ, బోర్చర్లను తొలగిస్తున్న ఎస్ఎఫ్ఐ

దేవరకొండ, మే 07(జనంసాక్షి)
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండలో పర్మిషన్ లేకుండా ముందస్తు ఫ్లెక్సీ బ్యానర్స్ అంటించిన వాటిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తొలగించారు. అనంతరం అడ్మిషన్స్ సెంటర్ కు తాళం వేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో, ఐపీఎల్, ఐఐటి, స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ఓ పాఠశాల యజమాన్యం ఇప్పటికే ఫ్లెక్సీ, బ్రోచర్స్ వివిధ రకాలుగా ప్రచారం చేయడం నిబంధన ప్రకారం విరుద్ధమని అన్నారు. జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు అనుమతి లేదని ప్రకటించిన వాళ్ళు ప్రచారం కొనసాగించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ నాయకుల సపోర్టుతో ఈ పాఠశాల పర్మిషన్ ఫైల్ ముందుకు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, సి. హెచ్ కార్తీక్, అర్జున్,నాని, మనోహర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## మట్టపల్లి శ్రీ రాజ్యలక్ష్మి గోశాల గోవులకు

# గ్రాసం వితరణ

**హుజూర్ నగర్, మే 6 (జనంసాక్షి):**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టపల్లిలో శ్రీ రాజ్యలక్ష్మి గోశాల గోవులకు గ్రాసం దాత హుజూర్ నగర్ పట్టణ రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ్య మంగళవారం ఒక ట్రాక్టర్ వరిగడ్డిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టపల్లి గోశాలలో 150 గోవులు వున్నాయని, సర్వదేవతల నిలయం గోమాత, ఆ గోమాతలకు గడ్డి, బెల్లం, నవధాన్యాలు, గ్రాసం ఇచ్చిన దాతలకు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని స్వామి వారిని కోరారు. పుట్టినరోజు, పెండ్లిరోజు ఏదైనా సందర్భంగా పశుగ్రాసం కొరత లేకుండా ధాతలు, రైతులు ముందుకు వచ్చి గడ్డిని గోశాలకు వితరణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, కోల్లపూడి యోహాన్, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, సోషల్ మీడియా వారియర్ కొత్తూరు క్రాంతి కుమార్, కస్తాల సైదులు, తండు సాయిరాం గౌడ్, కంప గోపి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి, గడ్డము అనిల్, గొట్టే కిరణ్, జానీ, అభయాంజనేయ దేవస్థాన చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వాసవీ కన్యక పరమేశ్వరి జయంతి..

**భద్రాచలం మే 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం వాసవి నగర్ లో కొలువై ఉన్న వైశ్యకుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి జయంతి వేడుకలు శ్రీ కన్యకా పరమేశ్వరి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దశమ ప్రతిష్ఠా వార్షికోత్సవము, 1021వజయంతి మహోత్సవములు ఆద్యంతము నిష్ఠ నియమాలతో వేద పండితులతో విశేష పూజా కార్యక్రమాలు కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసునామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి, శుక్రవారం మే నెల 2వ తారీకున దశమ వార్షికోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, నవకలశారాధన, లక్ష్మీగణపతి హెూమం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి హెూమం, పూర్ణాహుతి, నవకలశ స్నపనం, విశేష అభిషేకం, అలంకరణ, నీరాజన మంత్ర పుష్పం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం దీపాలంకరణ మహెూత్సవం అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. 6వ తేదీ మంగళవారం ఆర్యవైశ్య కన్యలకు (రజస్వల కాని బాలికలకు) శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి అంశగా విశేష మంగళస్నానం, అలంకరణ, పారాణి, మాలధారణ,



సామూహిక అష్టోత్తర పూజ, పాదపూజ, నైవేద్యసమర్పణ గావించు వినూత్న కార్యక్రమం నిర్వహించబడును. అమ్మవారి ప్రతిరూపాలుగా పూజలు గైకొన్న కన్యలచే భక్తులకు ఆశీర్వాదం అందచేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. 7వ తేదీ దశమితిథి, బుధవారం, అమ్మవారి జయంతి మహెూత్సవ కార్యక్రమాలలో తెల్లవారుజామున 4 గంటలకు భక్త బృదం వారితో నగర సంకీర్తన చేశారు. అనంతరం అమ్మవారి సుప్రభాత సేవ, విశేష అభిషేకం, సామూహిక కుంకుమార్చన, పుష్పాభిషేకం, ఉయ్యాల సేవ నిర్వహించారు. మహామంత్రపుష్పం, అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సా.గం.05-30లకు భద్రాచల పట్టణ పురవీధులలో అమ్మవారిని వేద పండితుల మంత్రోచ్చారణతో, మేళతాళాలు, కోలాట బృందాలు, వీనులవిందైన సంగీత విభావరి, రమణీయమైన విద్యుద్దీప కాంతులతో, సర్వపుష్పాంలంకరణ శోభితమైన రథంపై శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాలు ప్రపంచమంతటా ఉన్నాయి. వైశ్యులు ప్రధానంగా వాసవీ అమ్మ వారి పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యకా పరమేశ్వరి భక్త బృందం, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**కొండమల్లేపల్లి, మే 7 ( జనంసాక్షి ) :**
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం శ్రీ అష్టలక్ష్మి శ్రీ చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని పూల మాలలతో అలంకరించి మహిళలు మంగళ హారతులతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ముఖ్య నాయకులు మాట్లాడుతూ శ్రీ వాసవి మాత జయంతి శుభ సందర్భంగా సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు వ్యాపార వాణిజ్యాలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగాలని వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వూరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, కోశాధికారి ముచ్చర్ల కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీలా లక్ష్మయ్య, రాచమళ్ళ నరసింహ, పోలా శంకరయ్య, బూరుగు కుమార్, దొడ్డి సుధాకర్, జిన్నం రామ్మూర్తి, మారం వెంకటేశ్వర్లు, గోవిందు



జగతయ్య, మిర్యాల భరతయ్య, తోట నరసింహ, మంచికంటి జగన్మోహన్, బూరుగు హరి ప్రసాద్, పంపాటి శ్రీధర్, దుండిగల్ల వెంకటేశ్వర్లు, దుండిగల్ల అశోక్, నీలా రవీందర్, హెచ్చ శ్రీరాములు, బూరుగు శ్రీకాంత్, నీలా విజయ్ ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**కొండమల్లేపల్లి, మే 7 ( జనంసాక్షి ):**
కొండమల్లేపల్లి పట్టణంలోని మల్లెల గట్టుపై గల శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహెూత్సవ ములు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనం, మూలమంత్రయజ్ఞం, పూర్ణాహుతి మహెూత్సవం, స్వామివారి కల్యాణ మహెూత్సవం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కమిటీ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కర్నెకంటి జంగా చారి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాలజ్ఞానం ప్రకారం కలియుగం నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పసునూరి నరేందర్ చారి, మల్లోజు వీరాచారి, మోర కిరణ్ చారి, భాస్కర్ చారి, మల్లోజు వీరాచారి, అచ్యుతాచారి, ఆందోజు కోటాచారి, బొల్లోజు వెంకటాచారి, పోలోజు శివాచారి, నారోజు సైదాచారి, నడికూడ నరసింహ చారి, పసునూరి సత్యనారాయణ చారి, నాగచారి, మీనాచారి, గుంటోజు సత్తయ్య, విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన న్యాయవాద పాలకవర్గం

**హుజూర్ నగర్, మే 6 (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారదను హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి మాట్లాడుతూ తమకు నూతనంగా మంజూరు కాబడిన రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల తాత్కాలిక భవనాల నిర్మాణాల కొరకు స్థల పరిశీలన నిమిత్తం హుజూర్ నగర్ కోర్టుకు రావలసిందిగా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందిస్తూ ఒక వారం రోజుల్లో తప్పనిసరిగా హుజూర్ నగర్ కోర్టును సందర్శిస్తారని హామీ ఇచ్చారు. త్వరిత కాలంలోనే మూడు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరి చేయించుకోవడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని ఆమె అభినందించారు. అలాగే కోర్టులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని న్యాయవాదులు జిల్లా న్యాయమూర్తి కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు న్యాయమూర్తిని బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, ధూళిపాళ శ్రీనివాసరావు, ఏజీపీ లు రేణుకాదేవి, సురేష్ కుమార్, సంధ్య, మహిళా



ప్రతినిధి కోలా రమాదేవి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, గొట్టే ప్రశాంత్, చిత్రం నాగేష్, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, రామ లక్ష్మారెడ్డి, వెంకటేష్, రమేష్, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, అడవి రాముడు, సురేందర్ రెడ్డి, రామారావు, శ్రీను నాయక్, సైదా హుస్సేన్, రామారావు, పసుపులేటి వీరు, నాగపాష తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం కాంగ్రెస్ తోనే సాధ్యం

తహసీల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ నాయకులు భోజ్య నాయక్ నల్లమోతు వెంకటరమణ తుమ్మలపల్లి సురేష్ బొర్రా సురేష్ ఫజల్ భక్ష్ కిరణ్ రెడ్డి గుగులోతు బాబు తదితరులు పాల్గొన్నారు



## రైతు వేదికలో కరెంటు లేక అల్లాడిపోతున్న రైతులు

**మధిర, మే 7 జనంసాక్షి :**
మధిర మండలంలోని రాయపట్నం రైతు వేదికలో కరెంటు లేక రైతులు అల్లాడిపోతున్నారు.గ్రామం మొత్తం కరెంటు ఉన్న రైతు వేదికలో కరెంటు లేకపోవడంతో ఉక్కపూతతో ఇబ్బంది పడుతున్నారు. రాయపట్నం, ఇల్లూరు, దేశనేనిపాలెం గ్రామాల నుండి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రైతు నమోదుకు వచ్చిన రైతులు కరెంటు లేకపోవడంతో ఫ్యాన్లు తిరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు నమోదు కార్యక్రమంలో సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో ఎక్కువ మంది పేర్లు నమోదు చేయలేక పోతున్నట్లు, రైతులు పదేపదే రైతు వేదికల వద్దకు రావలసిన పరిస్థితి ఏర్పడుతుందని , ఎండాకాలం బాగా ఉబ్బతీయడంతో అసౌకర్యంగా ఉందని రైతులు వాపోతున్నారు. గ్రామంలో కరెంటు ఉందని, కానీ రైతు వేదిక లో కరెంటు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

**మధిర, మే 7 జనంసాక్షి :**
మధిర మున్సిపాలిటీ పరిధిలో లడక బజారు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రేమాను రాగాలకు ప్రతి కైనా అమ్మాయి పుట్టడం వలన తల్లిదండ్రులను షేక్ సుభాని కరిష్మా లను సన్మానించి స్వీట్ బాక్సు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిర మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టటం అదృష్టమని ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ cdpo, బాల త్రిపుర సుందరి సూపర్వైజర్లు కె జ్యోతి కుమారి టి సుజాత కుమారి పి అన్నపూర్ణ ,జె సత్యవతి వార్డు ఆఫీసర్ షేక్ గౌషాబేగం.ఆశ వర్కర్ ముంతాజ్ ఏఎన్ఎం వై లక్ష్మి . హెల్త్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి లంకా కొండయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత..

**● ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ ● బజాజ్ పల్సర్ స్వాధీనం..**

**భద్రాచలం మే 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కూనవరం రోడ్డులో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు తనిఖీలు నిర్వహించగా అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. స్వాధీనం చేసుకున్న 17.5 కేజీల ఎండు గంజాయితోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ద్విచక్ర వాహనం (బజాజ్ పల్సర్), రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి తూకం వేయగా 17.5 కేజీలు ఉన్నట్లు దాని విలువ 8.75 లక్షలుగా నిర్ధారించారు. ఆంధ్ర- ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ బండిలో గోదావరిఖని కి అక్రమంగా తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ఎస్.ఐ గౌతమ్ తన సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి..

**భద్రాచలం మే 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో భద్రాచలం మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారాంరాజు 101వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారాంరాజు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి శౌర్య ప్రతాపాలను కొనియాడారు. స్వాతంత్ర్య భారత సంగ్రామంలో శివాజీ తరువాత అంతటి పోరాట పటిమ కనపరచిన మహావీరుడు అల్లూరి సీతారామ రాజు అని దేశ స్వతంత్రం కొరకు తన ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకుడని అల్లూరి చరిత రానున్న తరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ మెంబెర్ కుంజా ధర్మం, జిల్లా



నాయకులు నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, పి సి. కేశవ్, బోడ సత్యనారాయణ, చక్రవర్తి, తెలగాని సురేష్, మండల నాయకులు ముత్యాల చంద్ర శేఖర్, అల్లాడి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

### దేవాదాయ శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ, మే 7 ( జనంసాక్షి)
గతంలో ఎన్నడూ లేని విధంగా యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్ ను నియమిస్తున్నందున బీసీలకు అవకాశం కల్పించాలని సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో సర్పంచ్ నుంచి మంత్రుల వరకు కేవలం ఒకే కులానికి చెందినవారు ఉంటున్నారని బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే ఉపయోగించుకుంటున్నారని కనీసం దేవస్థాన చైర్మన్ పదవైన బీసీలకు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్, చంద్రమోహన్, రాయ్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ పట్ల హర్షం వ్యక్తం చేసిన తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, మే 7 ( జనం సాక్షి)..**
ఆపరేషన్ సింధూర్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం లో గత నెలలో భారతీయులపై కాల్పులు జరిపి 27 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేయాలని భారతదేశం మొత్తం ముక్తకంఠంతో కోరుకుంది,భారతదేశ పౌరులందరూ పార్టీలకతీతంగా, కులాలకతీతంగా, మతాలకతీతంగా ఐక్యంగా ఉండి భారతదేశం జోలికి



వస్తే అంతం చేస్తాం అనే విధంగా భారతదేశ ప్రజలందరూ ముందుకు సాగిన సందర్భంలో నేడు జరిగిన ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రముఖలను మట్టు పెట్టినందుకు భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భారత ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన అన్నారు భారత్ ప్రజల జోలికి వస్తే పాకిస్తాన్ భరతం పడటానికి భారత పౌరులందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో.. జగదీష్, గోపి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేద కుటుంబ కల ఇల్లు ఆ కలను నిజం చేస్తున్నాం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్సా ఆనంద్, స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ తాతారావు, డిఎల్పిఓ సుధీర్ కుమార్, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతిథులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కు మెమోరాండం అందజేత - అధ్యక్షుడు పారెల్లి మహేష్

**చిలుకూరు,మే 07 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ ఆధ్వర్యంలో చిలుకూరు తహశీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు పారెల్లి మహేష్ మాట్లాడుతూ అక్రమంగా చొరబడిన బంగ్లాదేశ్



రోహింగ్యాలు, పాకిస్తాన్ దేశస్తులు ఎవరైనా మన మండలంలో ఉంటే వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకొని వారి వారి దేశాలకు పంపించాలని అన్నారు. అంతే కాకుండా పాకిస్థాన్ ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్క భారతీయుడు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అందరూ ఖండించి మన దేశ రక్షణ దళానికి అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునుగంటి నాగాచారి, వెంకన్న, మీసాల మట్టయ్య, బట్టు పంతు, వీరస్వామి, తదితరులు, పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ శానిటేషన్ వర్కర్ భర్త మృతికి ఆర్థిక సహాయం

**మోత్కూర్ మే 7 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ పోలీస్ స్టేషన్ లో ఇట్టబోయిన మంగమ్మ శానిటేషన్ వర్కర్ గా పనిచేస్తున్నారు. ఆమె భర్త లక్ష్మయ్య ఆకస్మికగా మృతి చెందాడు. కడు పేదరికంలో ఉన్న ఆమె కుటుంబానికి ఎస్ఐ నాగరాజు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి 42 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# మిల్లర్ల దోపిడీ,నష్ట పోతున్నా రైతులు

## ఐకెపి అధికారుల ముందు అవేదన వ్యక్తం చేసిన రైతులు..

**ఆత్మకూరు ఎస్.. మే 7(జనంసాక్షి)** ధాన్యం కొనుగోలు విషయంలో లో జనగాం రైస్ మిల్లర్లు దోపిడీ తో ఐకెపి నిర్వాహకులు, రైతులు తీవ్రం గా



నష్ట పోతున్నామని ఐకెపి అధికారుల వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పాతర్లపాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏపీఎం మంజుల సిసి సుధాకర్ సిబ్బందిలు పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా జనగాం రైస్ మిల్లులు ఏదో ఒక తిరకాసు పెట్టి ఏదో ఒక రకంగా ధాన్యాన్ని తరుగు కింద దోచేస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్క సెంటర్ నుండి ఇప్పటివరకు 9 లారీల ధాన్యం జనగాం రైస్ మిల్లు కు తరలించగా ప్రతి లోడులో తేమ, కాంటాలు, తాలు సాకుతో ప్రతి లోడుకు 5 నుంచి 6 క్వింటాలు ధాన్యాన్ని దోచేస్తున్నారని రైతులు ఆరోపించారు. కంప్యూటర్ కంటాల తూకాలు వేసిన ధాన్యాన్ని మోసపూరితమైన వే బ్రిడ్జిల తూకాల్లో తేడాలు చూపిస్తూ రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లపై పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకొని కొనుగోలు మిల్లులను మార్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీఎం మంజుల మాట్లాడుతూ గురువుల కేంద్రంలోని ధాన్యాన్ని సక్రమంగా ప్రాంతాలు వేసి పంపించాలని తెలిపారు.మిల్లర్ల తీరుపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని మిల్లులను మార్చే అధికారం ఉన్నతాధికారుల చేతిలో ఉన్నట్లు తెలిపారు.తూకాలలో గాని, తేమలో గాని, తాలు విషయంలో ఎలాంటి నష్టం జరిగిన రైతులకు ఇబ్బంది కలగకుండా ఆ నష్టాన్ని కొనుగోలు కేంద్ర వారే భరించాలని ఆదేశాలు ఇచ్చారు.



# రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు పొందిన దర్గాయి హరిప్రసాద్

**భువనగిరి టౌన్, మే 7(జనం సాక్షి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు భువనగిరి పట్టణానికి చెందిన దర్గా హరి ప్రసాద్ గారికి ఈరోజు హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాగరిగారి ప్రీతం గారి చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం గారికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, నాయకులు పడిగెల ప్రదీప్, దాసరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలను అడ్డుకుంటాం పూస శ్రీనివాస్



**భువనగిరి టౌన్, మే 7(జనం సాక్షి)** ఈరోజు భువనగిరి పట్టణం లోని స్థానిక బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద శివసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పూసా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లొ జరగబోయే అందాల పోటీని అడ్డుకుంటామని డిమాండ్ చేశారు ఈ అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. దేశంపై శత్రుదేశం అయిన పాకిస్తాన్ పైల్గంలో 28 మందిని చంపి మన దేశాన్ని సరిహద్దులు కలిగింప చర్యలు చేపడుతుంటే దేశానికి మద్దతుగా గ్రామగామాల రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సైన్యానికి అండగా ఉండాలని తెలిపారు. సంస్కృతి అందులో పోటీలు జరగడం సిగ్గుచేటని దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు పోచంపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలకు వచ్చే మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొని వారిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదరిపాల మల్లేష్ యాదవ్ న మీద శేఖర్ వెంకన్న సాయి ఉడతా కాంతి కుమార్ యాదమ్మ శోభ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి తూకంలో తేడా రావద్దు

## జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** కొనుగోలు కేంద్రాలలో కాంటా వేసేటప్పుడు తూకంలో తేడా రా కుండా జాగ్రత్తగా కాంటా వేయాలని జిల్లా అదనపు కలెక్టర్



పి.రాం బాబు ఆదేశించారు. బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చివ్వెంల మండలం వట్టి ఖమ్మంపహాడ్ ,వాల్యతండా, అక్కల దేవిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. వడ్లలో తాలు, చెత్త లేకుండా ధాన్యం శుభ్రపర్చిన తర్వాత కాంటా వేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. రికార్డులు పరిశీలించి ఇప్పటి వరకు వట్టి ఖమ్మం పహాడ్ -1 నుంచి 16584 క్వింటాలు, వాల్యతండా నుండి 17505 క్వింటాలు, అక్కలదేవిగూడెం నుండి 5574 క్వింటాలు కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించటం జరిగిందని తెలిపారు. వాల్యతండా కొనుగోలు కేంద్రంలో కాంటా వేస్తున్న ధాన్యం పరి శీలించి రైతులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో సిసి వెంకన్న, కొనుగోలు కేంద్ర నిర్వాహ కులు శిరీష, మల్లీశ్వరి, శైలజ, ప్రియాంక, గుర్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం

అధికారి కె.నారాయణ రెడ్డి, నేరేడుచర్ల ఎంపీడీవో డి.సోమసుందర్ రెడ్డి, తిరుమలగిరి మండల పంచాయతీ అధికారి భీమ్ సింగ్ హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామసభ పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజా భాగస్వామ్య పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం, స్వచ్ఛందంగా సమా చారాన్ని వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామసభలను బలోపేతం చేయడం, మహిళా అనుకూల గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత, పిల్లల రక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణను అందించారు.మొదటి రోజున గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామసభ సమాచార హక్కు చట్టం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. భాగస్వామ్య పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర, వివిధ విభాగాలు, స్వయం సహాయక బృందాలు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకునే వ్యూహాలు గురించి చర్చించారు.రెండవ రోజున పంచాయతీ కార్యదర్శి ప్రజా ప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, మహిళా ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని అధిగమించడంలో పంచాయతీ కార్యదర్శి వారికి ఎలా సహాయపడగలరనే దానిపై బృంద చర్చలు జరిగాయి. గ్రామసభను బలోపేతం చేయడంలో



వివిధ వాటాదారుల పాత్ర, మహిళా గ్రామసభలకు ప్రజలను సమీకరించే వ్యూహాలు, గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు చట్టం అమలు ద్వారా పారదర్శకతను ఎలా ప్రోత్సహించాలనే అంశంపై కూడా చర్చించారు.నిపుణులు పిల్లల హక్కులపై అవగాహన కల్పించారు.పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు, సవాళ్లపై చర్చ జరిగింది.సూర్యాపేట జిల్లా నుండి 35 మంది పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.